ప్రజాశక్తి
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 5
శ్రీ సత్యసాయి

మహిళా వాలంటీర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

సేవే లక్ష్యంగా పనిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సేవే లక్ష్యంగా వాలంటీర్లు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్లో నాల్గో ఏడాది వాలంటీర్లకు అభినందన సభను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, పెనుకొండ జెడ్పీటీసీ శ్రీరాములు, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ ఎంపికైన లబ్ధిదారులకు తోడుగా సహాయకారిగా వ్యవహరిస్తున్నందుకు వాలంటీర్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కరోనా సమయంలో వాలంటీర్ల సేవలు ప్రశంసనీయమన్నారు. ఆదివారమైనా, పండగ దినమైనా, సెలవు రోజైనా ఉదయమే లబ్ధిదారులకు పింఛన్లు అందించడంలో వాలంటీర్ల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఇదే స్ఫూర్తితో నిరంతరం పని చేయాలని కలెక్టర్ కోరారు. పేదలకు మంచి చేసే ఈ యజ్ఞంలో వాలంటీర్ల సేవలు చిరకాలంకొనసాగేలా వారిని మరింతగా ప్రోత్సహిస్తూ ఇప్పటివరకు ఇస్తున్న నగదు పురస్కారాల మొత్తాన్ని మరింత పెంచి ఈరోజు అందజేయడం జరుగుతున్నదన్నారు. గతంలో సేవా వజ్రకు రూ.30వేలు ఉండగా ప్రస్తుతం రూ. 45వేలు, సేవా రత్నకు రూ. 20వేలు ఉండగా రూ. 30వేలు, సేవా మిత్రకు రూ. 10వేలు ఉండగా రూ. 15వేలు అందించడం జరుగుతుందన్నారు. సంవత్సర కాలం నిరంతరాయంగా సేవలు అందిస్తున్న వాలంటీర్లకు వారు అందించిన సేవలు ఆధారంగా మూడు కేటగిరీలలో ఈ పురస్కారం అంస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఐదుగురు వాలంటీర్లకు సేవావజ్ర అవార్డులు, మండల, మున్సిపాలిటీలలో 5 సేవా రత్న అవార్డులు, సేవా మిత్ర అవార్డులతో పాటు వాలంటీర్లను శాలువా, సర్టిఫికెట్, మెడల్ తో పాటు నగదు బహుమతులు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. శ్రీ సత్య సాయి జిల్లాలో 9343 మంది వాలంటీర్లను సన్మాన కార్యక్రమానికి ఎంపిక చేశారు. జిల్లాస్థాయిలో 31 మందికి సేవ వజ్ర, సేవా రత్న క్రింద 187 మందికి, సేవా మిత్ర కింద 9125 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అత్యుత్తమ సేవా వజ్ర ద్వారా కదిరి రూరల్ కుమ్మర వాండ్ల పల్లి కి చెందిన టి. విజయలక్ష్మి, కొత్తచెరువు అమృత, మడకశిర రూరల్‌కు రూపకళ తదితరులకు ఒక్కొక్కరికి రూ. 45వేల నగదు బహుమతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేడు కార్మికుల సమ్మె.. గ్రామీణ బంద్..!

◆ కదం తొక్కనున్న రైతులు, కార్మికులు ◆ జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు ◆ మద్దతు ప్రకటించిన వామపక్షాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కార్మికులు, కర్షకులు తమ సమస్యలపై నేడు దేశవ్యాప్తంగా కదం తొక్కనున్నారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సిద్ధమయ్యారు. కార్మిక సంఘాలు దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చి ఉండగా, రైతు సంఘాలు గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్ దేశ వ్యాప్తంగానున్న అన్ని కార్మిక సంఘాలతోపాటు, రైతు సంఘాలు చేపట్టనున్నాయి. ఇప్పటికే రైతులు ఢిల్లీలో పెద్దఎత్తున పోరాటానికి దిగిన విషయం తెలిసిందే. మూడు నల్లచట్టాలను రద్దు చేయనున్నట్టు గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే కనీస మద్దతు ధరకు గ్యారెంటీ ఇవ్వడంలోగానీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయడంపై ఏ మాత్రం చర్యలు తీసుకునే పరిస్థితుల్లేక పోవడంతో రైతులు మరో

సమ్మెను విజయవంతం చేయాలని ఓడీసీలో ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

పోరాటానికి సిద్ధమయ్యారు. రాష్ట్రంలోనూ రైతు సంఘాలు దేశ వ్యాప్త సమస్యలతోపాటు ఇక్కడి సమస్యలను జోడించి బంద్‌కు పిలుపునిచ్చారు. ఇందులో గతేడాది పంటనష్టానికి సంబంధించిన పంటనష్ట పరిహారమివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, 2013 భూసేకరణ చట్టం అమలుచేయాలని ఇలా అనేక డిమాండ్లను రైతులు ప్రభుత్వం ముందు ఉంచుతున్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక కార్మికులు కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తుండగా, రాష్ట్రంలో కనీస వేతనం రూ26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ తదితర అంశాలపై నేడు రైతులు, కార్మికులు సమ్మె, గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమాలకు వామపక్షాలు మద్దతు తెలిపాయి.

ఆర్‌బికె భవనాన్ని ప్రారంభించిన మంత్రి ఉషశ్రీచరణ్

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా వైసిపి పాలన

మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-రొద్దం

మహాత్మగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన చేస్తున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. మండలంలోని రెడ్డిపల్లి, తురకలాపట్నం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను గురువారం మంత్రి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అందించాలనే ఉద్దేశంతో సిఎం జగన్ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. అధికారులు విధులు నిర్వర్తించడానికి ఆటంకం కలగకుండా సరైన సౌకర్యాలు ఉండేలా రూ. లక్షలు ఖర్చు చేసి ప్రతి పంచాయతీకి నూతన భవనాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇప్పటికే చాలా చోట్ల సచివాలయ భవనాలను ప్రారంభించామని, ఇంకా కొన్ని ప్రారంభం కావాల్సి ఉందన్నారు. రెడ్డిపల్లి, తురకలాపట్నం సచివాలయాలను ప్రారంభించినట్లు తెలిపారు. బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినని ప్రొటోకాల్ పాటించలేదని కలిపి సింగిల్‌విండో అధ్యక్షులు కెపి.శ్రీనివాసులు ఫిర్యాదు చేయగా స్పందించిన మంత్రి అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించినట్లు తెలిసింది. కార్యక్రమంలో సర్పంచులు రామాంజనేయులు, నరేందర్‌రెడ్డి, జడ్పిటిసి పద్మ అక్కులప్ప, ఎంపిపి చంద్రశేఖర్, వి.నారాయణరెడ్డి, మారుతిరెడ్డి, అక్కులప్ప, సి.నారాయణరెడ్డి, ఎన్.నారాయణరెడ్డి, వినయ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

హామీల అమలుకై మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మడకశిర

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం మున్సిపల్ కార్మికులు ధర్నా చేప ట్టారు. మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమ్మె చేపట్టి న సందర్భంలో వేతనం, హెల్త్ అలవెన్స్ కలిపి రూ. 21 వేలు, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ అల వెన్స్, అండర్ డ్రెయినేజీ కార్మికులకు రూ. 24,500 వేతనం, తదితర వాటిపై హామీలు ఇవ్వడంతో పాటు రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారన్నారు. 30 రోజులైనా ఇంతవరకూ వాటిని అమలు చేయలేదన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆయా హామీలను అమలు చేయాలని లేనిచో భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో మున్సిపల్ యూనియన్ నాయకులు రామాంజనేయులు, బాలు, మల్లేష్, శ్రీనాథ్, బాబు, సుబ్బరాయుడు, శివమ్మ, ఎల్లమ్మ, అనంతమ్మ పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

ప్రజాశక్తి-మడకశిర

పట్టణంలో గురువారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి సర్కిల్ నుంచి వేలాది మంది మహిళలు, యువత చేతిలో జెండాలు పట్టుకొని స్థానిక అమరాపురం బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేకంగా సేవాలాల్ చిత్రపటాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. డిజె నిర్వహించి ఆటపాటలతో పట్టణమంతా హోరెత్తించారు. గిరిపుత్రులు మాట్లాడుతూ సేవాలాల్ అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని తెలిపారు. బంజారాలు రాజుల కాలం నుంచి బ్రిటీష్ కాలం వరకూ ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండే వారన్నారు. సేవాలాల్ తన బోధనలతో బంజారా జాతి పురోభివృద్ధికి కృషి చేశారన్నారు. దేశం, ధర్మం పట్ల సేవాలాల్ సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా గిరిపుత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంత్యుత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజనులు

మహిళాభివృద్ధికి చేయూతనిచ్చాం

◆ వైసిపి పాలనలో అందరికీ కష్టాలే
◆ నారా భువనేశ్వరి
◆ శ్రీసత్యసాయి జిల్లాలో ముగిసిన పర్యటన

ప్రజాశక్తి-హిందూపురం మడకశిర, గుడిబండ

టిడిపి ప్రభుత్వ హయాంలో మహిళాభివృద్ధికి ఆర్థిక చేయూతనిచ్చి వారి అభివృద్ధికి బాటలు వేశామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నిజం గెలవాలి పేరుతో నారా భువనేశ్వరి చేపట్టిన రాష్ట్ర వ్యాప్తయాత్ర శ్రీసత్యసాయి జిల్లాలో గురువారం 3వ రోజు కొనసాగింది. హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లో యాత్ర కొనసాగింది. చంద్రబాబు నాయుడు అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన హిందూపురం పట్టణం 8వ వార్డు టిడిపి కార్యకర్త యు.అంజినప్ప, మడకశిర నియోజకవర్గం, గుడిబండ మండలం, దిన్నెహట్టి గ్రామంలో పార్టీ కార్యకర్త ముత్తప్ప కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. మడకశిర మండలం అగ్రంపల్లి, కల్లుమర్రి, కదిరేపల్లి తదితర గ్రామాల్లో టిడిపి నాయకులను కలిసి మాట్లాడారు. మడకశిరలో ఎన్టీఆర్ విగ్రహానికి

హిందూపురంలో అంజినప్ప కుటుంబానికి ఆర్థికసాయం చెక్కును అందిస్తున్న భువనేశ్వరి

నివాళులు అర్పించి అక్కడ మహిళలతో ముఖిముఖి నిర్వహించి మాట్లాడారు. మడకశిరలో నిర్వహించిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అన్ని మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మహిళల ఆర్థికాభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు తెలియజేశారు. వైసిపి అక్రమ పద్ధతుల్లో గెలిచేందుకు ఓటరు జాబితాలో టిడిపి మద్దతుదారుల ఓట్లను తొలగించే కుట్రలకు పాల్పడుతోందన్నారు. దీనిపై అప్రమత్తంగా ఉండి ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో వారి పేర్లు చూసుకోవాలన్నారు. వ్యక్తిగత అజెండాతో పరిపాలన సాగిస్తున్న వైసిపిని రాబోయే రోజుల్లో ఇంటికి పంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధిని కాంక్షించి 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. నారా భువనేశ్వరి దిన్నేటి గ్రామానికి వెళ్లిన సమయంలో పలువురు వైసిపి మద్దతుదారులు ఆపార్టీని వీడి టిడిలో చేరారు. భువనేశ్వరి, గుండుమల తిప్పేస్వామిలు వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హిందూపురం అభివృద్ధికి నాడు నాన్న నందమూరి తారక రామారావు నేడు తమ్ముడు నందమూరి బాలకృష్ణ కృషి చేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. హిందూపురం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర సందర్భంగా శింగనమల గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త హేమంత్ యాదవ్, శోభాయాదవ్ దంపతులకు మగ పిల్లాడికి కుశాల్‌కష్ణ అంటూ భువనేశ్వరి నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్సీ అనురాధ, మడకశిర నియోజకవర్గం అబ్జర్వర్ పార్థసారధి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకష్ణతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మడకశిరలో భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న గుండుమల తిప్పేస్వామి

భువనేశ్వరికి పుట్టపర్తి విమానాశ్రయంలో వీడ్కోలు పలుకుతున్న టిడిపి నాయకులు

పుట్టపర్తిలో వీడ్కోలు

శ్రీ సత్యసాయి జిల్లాలో మూడు రోజులు పర్యటన ముగించుకుని నారా భువనేశ్వరి పుట్టపర్తి విమానాశ్రయం నుంచి గన్నవరానికి గురువారం సాయంత్రం వెళ్లారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆమె పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, రాప్తాడు, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లో పర్యటించారు. గన్నవరం వెళ్తున్న ఆమెకు సత్యసాయి విమానాశ్రయంలో టిడిపి నేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత, బికె.పార్థసారధి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, బండారు శ్రావణి, సామకోటి ఆదినారాయణ, జయప్రకాష్, శభ చంద్ర, బొమ్మయ్య, శ్రీరామ్ నాయక్ తదితరులు ఆమెకు వీడ్కోలు పలికారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ గోపి

వాహనాల తనిఖీ

లేపాక్షి : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ గోపి సూచించారు. ఎస్ఐ గురువారం జాతీయ రహదారిపై గలిబిపల్లి క్రాస్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి వాహనదారుల కు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన రికార్డులను వెంట ఉంచుకో వాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టు కోవాన్నారు. కారులో వెళ్లే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అతివేగం, మద్యం తాగి వాహనం నడపరాదని హెచ్చరించారు. రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సూచించారు. ఎస్‌తో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

వైసిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాంతరాజ్

అమరాపురం : మండలంలోని హల్కూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నేత హల్కూర్ కాంతరాజు బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆయన గురువారం స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నన్ను గుర్తించి పదవి ఇచ్చినందుకు సిఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మడకశిర ఎమ్మెల్యేగా ఈర లక్కప్పను, హిందూపురం ఎంపిగా శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి ఈరన్న, హల్కూరు సురేష్‌కుమార్, రాష్ట్ర కుంచిటి ఒక్కలిగ డైరెక్టర్ వీరకేతరాయప్ప, ఎంపిటిసి హనుమంతరాయప్ప, కెంకర నాగరాజు, సదా నందగౌడ, డీలర్ శివకుమార్, జయప్రకాష్, నారాయణ, గడ్డం రాజు, రామ్మూర్తి, కెంకెర వెంకటప్ప, పులికుంట మంజునాథ్ పాల్గొన్నారు.

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

ముదిగుబ్బ : వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక సొసైటీ ఆవరణలో నిర్వహించిన వైయస్సార్ నాలుగో విడత సంబరాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాలుగో విడత మంజూరైన నిధుల నమూనా చెక్కును మహిళా సంఘాలకు అందించారు, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమల సేవే నాయక్, మండల కన్వీనర్ సివినారాయణరెడ్డి, ఇందుకూరు నారాయణరెడ్డి, సర్పంచు లక్ష్మీదేవి చెందారాయుడు, సచివాలయాల కార్యదర్శి భాస్కర్, మండల ఉపాధ్యక్షులు వరలక్ష్మీ వెంకటేశ్వర రెడ్డి, వెంకటరెడ్డి, ఎంపీడీవో నాగ శేషాచల రెడ్డి పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

'సూపర్ సిక్స్'తో ప్రజలందరికీ న్యాయం : టిడిపి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ప్రజలందరికి న్యాయం చేసేందుకు చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలు రూపొందించారని మండల టీడీపీ నాయకులు అన్నారు. గురువారం మండలంలోని బుడ్డారెడ్డిపల్లి, ఏలుకుంట్ల, తనకం టివారిపల్లి గ్రామాల్లో బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లో ఇంటింటీ తిరుగుతూ కరపత్రాలు అందించి సూపర్‌సిక్స్ పథకాల ప్రాధాన్యతను వివరించారు. పరిటాలశ్రీరామ్ ప్రజల సమస్యలను పరిష్కారించేందుకు విన్నూతంగా ఏర్పాటుచేసిన ఫిర్యాదుల బాక్సులో ప్రజలు తమ ఫిర్యాదులను వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, విజయసారథి, చిగిచెర్ల రాఘవరెడ్డి, తలారివెంకటలక్ష్మి, పోతలయ్య, ఏగినాటి రమణ, జయప్రకార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే ముస్లిముల అభివృద్ధి

ధర్మవరం టౌన్ : టీడీపీతోనే ముస్లీం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని టీడీపీ హిందూపురం పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాగూర్ హుస్సేన్ అన్నారు. పట్టణంలోని 27వవార్డులో ముస్లీం నాయకుల ఆధ్వర్యంలో ముస్లీంకుటుంబాలకు యాసిన్నూర్ పోటోలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లీం మైనార్టీ సెల్ అధ్యక్షుల అత్తార్‌రహీంబాష, మైనార్టీనాయకులు రాళ్లపల్లిషరీఫ్, మైనార్టీ నాయకులు ఇమాములు, అస్లాం, మహబూబ్ బాషా, ఉస్మాన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, నాయకులు వీర, శంకర, ఆనందొడ్డి, ఆనందనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేద రైతులకు అండగా ఆర్‌డిటి

మడకశిర : గ్రామీణ ప్రాంతాల్లో రైతులను ఆదుకోవడమే ఆర్‌డిటి ముఖ్య ఉద్దేశమని రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున తెలిపారు. రొళ్ల మండలంలోని బంద్రేపల్లి గ్రామంలో గురువారం 68 మంది పేద రైతుల పొలాల్లో రాళ్లు, గుట్టలు, చెట్లు తొలగించే భూ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రైతులందరూ పొలాల్లో పంటలు సాగు చేయడంతో పాటు, భూమి విలువను పెంచి రైతులను ఆదుకోవడమే ఆర్‌డిటి ఉద్దేశమని తెలిపారు. గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని ఏరియా టీమ్ లీడర్ ఓబులేసు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌కు సర్పంచుల సత్కారం

గోరంట్ల : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం నూతన తహశీల్దార్ అక్బాల్‌బాషాను వెంకటరమణపల్లి, పుల్లేరు సర్పంచులు అశ్వర్థరెడ్డి, ప్రభాకర్‌రావు, ఉప సర్పంచి శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. తహశీల్దార్‌ను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

కనీస సౌకర్యాల కల్పన తప్పనిసరి

ప్రజాశక్తి-చిలమత్తూరు

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన తప్పని సరి అని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. ఈ మేరకు చిలమత్తూరు మండల కేంద్రంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలించిన ఆయన అక్కడి వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పక్కన ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవనాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్‌కేంద్రాన్ని హై స్కూల్ భవనంలోకి మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భాగ్యలత, సర్వేయర్ సురేష్, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

నేడు రథసప్తమి వేడుకలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ దత్త శివ, మెటికల కుళ్లాయప్ప, శంకర సంజీవులు, సాగా సురేష్ మాట్లాడుతూ అర్చకులు సునీల్ కుమారాచార్యులు సుదర్శనాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు రోజులపాటు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బిల్లే నాగప్ప ,రంగా శ్రీనివాసులు, గుద్దిటి రామాంజి, దత్త వాలంటీర్లు పాల్గొన్నారు.

108 సేవలపై అవగాహన

ప్రజాశక్తి-లేపాక్షి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్ సేవలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో ఉన్న రోగులకు అంబులెన్సు ద్వారా చికిత్స అందించడంలో సిబ్బంది అనుసరించాల్సిన విధానాలను వివరించారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, 108 సిబ్బంది బాలిరెడ్డి, నారాయణస్వామి, నటేష్, నాగరాజ్, నగేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఓబుళదేవరచెరువు : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయప్ప పోరాటాల శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ, ఆశా, హమాలీ, స్వచ్ఛభారత్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళలకు జగనన్న ఆసరా

చిలమత్తూరు : మహిళలకు జగనన్న ఆసరాగా నిలుస్తున్నారని వైసిపి హిందూపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జి శాంతమ్మ, అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌చార్జి దీపిక అన్నారు. ఈ మేరకు గురువారం చిలమత్తూరు మండల కేంద్రం ఆర్‌బికె వద్ద ఏర్పాటు చేసిన సభలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనుషా, ఎంపిపి పురుషోత్తమ రెడ్డి, సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి,నాగరాజు యాదవ్, రాజారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సర్పంచి తిరుమలేష్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీవోగా సుధాకర్

ఓబుళదేవర చెరువు : ఒడిసి ఏపీవోగా సి.సుధాకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సోమశేఖర్ రెడ్డి సోమందేపల్లికు బదిలీగా ఆయన స్థానంలో బత్తలపల్లి నుండి సుధాకర్ బదిలీపై వచ్చారు.

టిడిపిలో చేరిక

తలుపుల : మాజీ ఎంపిపి మనోహర్‌రెడ్డి టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో కదిరి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ నాయకులు పివి.పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ మనోహర్ రెడ్డితో పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు టిడిపిలో చేరారు.

నిరుద్యోగులకు శిక్షణ

బత్తలపల్లి : నిరుద్యోగ యువత సేల్ అండ్ సూపర్‌వైజర్, కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని ఐకెపి ఎపిఎం సుదర్శన్ రాజు కోరారు. గురువారం స్థానిక భారతి మండల సమాఖ్య కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పాస్ అయిన 19 నుంచి 26 సంవత్సరాల వయస్సు కలిగిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులకు సేల్స్ అండ్ సూపర్వైజర్, కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అనంతపురం పంగల్ రోడ్డు వద్ద రాప్తాడు రోడ్డులోని టీటీడీసీ నందు ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుందన్నారు. శిక్షణా కాలం నాలుగు నెలలు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

కొత్తచెరువు : మండలంలోని మైలేపల్లిలో గల కరుణ వద్ధాశ్రమంలోని సుమారు వందలాది మంది వద్దులకు, అనాథ మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో దళవాయి వెంకటనారాయణ, వడ్డే సిమెంట్ పోలన్న వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరుణ వృద్ధాశ్రమం నిర్వాహకులు దావీదు, శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, నల్లమాడ మండలం ఎర్ర వంక పల్లి గంగులప్ప, ఇందుకూరుపల్లి ఉత్తన్న, కదిరి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

కదిరి పాలిటెక్నిక్ కళాశాలకు ఎన్‌బిఎ గుర్తింపు

కదిరి టౌన్ : కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ (ఎన్‌బిఎ) గుర్తింపు దక్కింది. కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ లో డిప్లొమా ఇన్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మూడు సంవత్సరాల కాల పరిమితితో ప్రోగ్రామ్స్ ఉన్నాయి. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిప్లొమా ప్రోగ్రాంకు ఎన్‌బిఎ గుర్తింపు లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ యం.నారాయణ తెలిపారు. పాలిటెక్నిక్ విద్యను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్వహించాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనలో భాగంగా ఎన్‌బిఎ గుర్తింపుతో ముందడుగు వేశామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి ఆదేశాలతో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిప్లొమా బ్రాంచికి 2024-2025 విద్యా సంవత్సరం నుండి మూడు సంవత్సరాలకు ఎన్‌బిఎ గుర్తింపు లభించిందని చెప్పారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పనిచేస్తున్న అందరి సహాయ సహకారాలతో ఎన్‌బిఎ గుర్తింపు పొందామని, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ వేముల వీరాస్వామి ఎన్‌బిఎ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారని ప్రిన్సిపల్ తెలిపారు.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT HINDUPUR
I.A.No.86/2021 in O.S. No.154/2020
G.Lakshminarayana Reddy
...Petitioner/Plaintiff
v/s
1.C.Shanthamma (Died) and another
...Respondents/Defendants
Notice to the respondent No.5
R.5:C.Chandrakala D/o Chandragiri Sreenivasa Reddy, R/o D.No.5-1-139, Sreekantapuramu, Hindupur, Anantapuramu Dist now Sri Sathyasai Dist.
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా 1వ ప్రతివాది సి.శాంతమ్మ చనిపోయినది. కనుక ఆమె వారసులుగా మిమ్మల్ని చేర్చుటకు గాను పై పిటిషను చెయ్యడం జరిగింది. కనుక పై దావాను 26/02/2024 వ తేదీన ఖుద్దున గానీ లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపవచ్చును. అట్లు కానీ యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:26/02/2024
A.NAGARAJU, B.A.,L.L.B,
ADVOCATE, HINDUPURAMU.

అవినీతి ఆరోపణలతో ఎస్‌ఒపై బదిలీ వేటు

విద్యార్థినులతో మాట్లాడుతున్న డిఇఒ

బదిలీని ఆపేందుకు ఎస్‌ఒ ఎత్తుగడలు
విద్యార్థినులను రెచ్చగొట్టి ఆందోళనకు ప్రేరేపణ
స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన డిఇఒ

ప్రజాశక్తి- చిలమత్తూరు

చిలమత్తూరు కేజీబీవి అవినీతి ఆరోపణలకు కేరాఫ్‌గా నిలిచింది. ఈ మేరకు ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి ఎస్‌ఒ రిహానాపై బదిలీవేటు వేశారు. అయితే తన బదిలీని ఆపేందుకు ఎస్‌ఒ అనేక ఎత్తుగడలు వేశారు. ఇందులో భాగంగానే గురువారం ఉదయం కేజీబీవీలో హైడ్రామా మొదలైంది. తమకు ఎస్‌ఒ రిహానా కావాలని కోరుతూ విద్యార్థినులు కేజీబీవీకి తలుపులు వేసి ఆందోళన చేశారు. అయితే ఎస్‌ఒ ఎత్తుగడలు చివరకు చిత్తయ్యాయి. చిలమత్తూరు కెజిబివిలో ఉన్న ఓ విద్యార్థిని మూడు నెలల క్రితం నైల్ పాలీస్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ బాలిక ఇచ్చిన సమాచారం మేరకు విద్యాశాఖ అదికారులు, చైల్డ్ లైన్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. కేజీబీవీలో కనీస వసతుల కల్పన, భోజనం వంటి వసతుల నిర్వహణలో ఎస్‌ఒ పూర్తిగా విఫలం అయిందని అవినీతికి పాల్పడిందని తెలుసుకున్నారు. దీంతో పాటు ఎస్‌ఒ గతంలోను అవినీతికి పాల్పడి సస్పెండ్ అయినా ఆమె ప్రవర్తనలో మార్పురాలేదని నిర్ధారణకు వచ్చారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు ఉండటం గమనించారు. విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలు తీసుకున్నారు. పదేళ్లుగా ఇక్కడే స్థిరపడిన ఆమెకు ఎలాంటి బదిలీ లేక పోవడంతోనే అంతా తానై వ్యవహరిస్తున్నట్లు గ్రహించారు. ఈ మేరకు విచారణ అధికారులు పై అధికారులకు నివేదిక పంపారు. దీంతో ఆమెపై అధికారులు బదిలీ వేటు వేశారు. అందులో భాగంగా ఎన్పీకుంట కుంటకు బదిలీ చేసినట్లు తెలిసింది. అయితే ఈ సమయంలోనే ఎస్‌ఒ తన బదిలీని నిలుపుదల చేయించుకునేందుకు ఎత్తుగడ వేశారు. అందులో భాగంగా గురువారం కెజిబివిలో హై డ్రామాకు తెరలేపారు. ఈనెల 14న రాత్రి ఓయువకునితో కేజీబివి వద్ద కొంత మంది విద్యార్థినిలకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ స్లోగన్స్ వంటివి నేర్పించినట్లు సమాచారం. అంతేకాకుండాకొంత మంది ఉపాధ్యాయులు ఆమెకు మద్దతుగా నిలిచారు. విద్యార్థినులతో తమకు ఎస్‌ఒ రిహానానే కావాలని లెటర్లు కూడా రాయించారు. ఇలా పక్కా ప్లాన్ ప్రకారం అనుకున్న విధంగానే గురువారం ఉదయం స్థానిక కేజీబీవీకి తాళం వేసుకొని లోపటి నుండే విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. ఎస్‌ఐ గంగాధర్ వచ్చి సర్దిచెప్పిన వినకపోవడంతో ఆయన వెనుతిరిగారు.

రంగంలోకి దిగిన డిఇఒ : విద్యార్థినుల ఆందోళన నేపథ్యంలో డీఈవో మీనాక్షి కేజీబీవీని సందర్శించారు. విషయం తెలుకుని ఎస్‌ఒ నిర్వాకంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'గతంలో చేసిన నిర్వాకం చాలక విద్యార్థులను రెచ్చగొట్టి మరింత రచ్చ చేస్తావా...? విద్యార్థినులు ఇచ్చిన పిర్యాదుల మేరకు బదిలీ చేశాం.రికమెండేషన్లు చేయిస్తూ కాలయాపన చేస్తావా...? ఫిబ్రవరి 8 న బదిలీ కావల్సి ఉన్నా ఇంత వరకు ఎందుకు రిలీవ్ కాలేదు. ఎందుకు ఎన్పీ కుంట లో రిపోర్ట్ చేసుకోలేద'ని ఎస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అన్ని రికమండేషన్లు అయిపోయి చివరికి విద్యార్థినులను రెచ్చగొట్టి అందోళన చేయిస్తావా.. పదేళ్ల ఒకే చోట ఉంటూ చేసిన అవినీతి చాలాదా' అని అన్నారు. అనంతరం డిఇఒ మీడియాతో మాట్లాడుతూ ఇక్కడ రిలీవ్ అయి ఎన్పీ కుంటలో జాయిన్ కావాల్సిన ఎస్‌ఒ లీవ్ పెట్టకుండానే లీవ్ పెట్టానని సమాధానం చెబుతున్నారని అన్నారు. కేజీబీవీలో విద్యాబుద్దులు నేర్పాల్సిన ఎస్‌ఒ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ ఎస్‌ఒ విద్యార్థులకు సంబందించిన ఆహారపదార్థాలు అన్ని అమ్ముకోవడం తన షాపుకు తీసుకోవడం వంటి పనులు చేస్తుందని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇవన్నీ రుజువు కావడంతోనే మరో చోటకు కలెక్టర్ బదిలీ చేయల్సి వచ్చిందని అన్నారు. అయితే బదిలీని కూడా లెక్కచేయకుండా తిరస్కరిస్తూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పుడు రిలీవ్ చేస్తున్నామని, ఇక నుంచి ఎన్పీకుంట ఎస్‌ఒగా ఉంటారని అన్నారు. ఇంకా ఓవర్ యాక్షన్ చేస్తే ఈమెను సస్పెండ్ చేయాల్సివస్తుందని అన్నారు. ఇక కేజీబీవీలో ఎలాంటి అవినీతి జరగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిసిడిఒ మాధవి తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో పంటలను కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం కల్పించాలని ఏపీ రైతుసంఘం జిల్లా సహాకకార్యదర్శి జెవి. రమణ డిమాండ్ చేశారు.ఈ మేరకు రైతుసంఘంకార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని, రైతు రుణాలు రూ.2లక్షల వరకు మాఫీచేయాలని, కేరళ తరహాలో రుణవిముక్తి చట్టాన్ని తీసుకురావాలని, నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు చర్యలను విరమించుకోవాలన్నారు. శుక్రవారం తలపెట్టిన భారత్ గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ధర్మవరం టౌన్ : మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని స్పందన ఆసుపత్రి నిర్వాహకురాలు డాక్టర్ సోనియా తెలిపారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు విషయాలు ఆమె వెల్లడించారు. స్త్రీ సాధికారత తోనే దేశ పురోగతి ఉంటుందన్నారు.

లబ్ధిదారులకు త్వరలో టిడ్కో ఇళ్లు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ప్రభుత్వంచే నిర్మించిన టిడ్కో ఇళ్లను అతి త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం పట్టణంలోని టిడ్కో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. సౌకర్యాలపై టిట్కో డిఇ, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఇళ్ల నిర్మాణం 20 రోజుల లోపల పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా అధికారులు వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు, టిడ్కో ఏజెన్సీ దారులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల వద్ద ఎమ్మెల్యే కేతిరెడ్డి, తదితరులు

వాడీవేడిగా మున్సిపల్ మీట్

వైసిపి, టిడిపి కౌన్సిలర్ల వాగ్వాదం

ప్రజాశక్తి-హిందూపురం

మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన గురువారం జరిగిన మున్సిపల్ సాధారణ సర్వ సభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 39 అంశాలతో కూడిన అజెండాతో పాటు 3 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను కౌన్సిల్ దృష్టికి తీసుకోచ్చారు. తమ వార్డుల్లో అభివృద్ధి జరగలేదని కొంత మంది కౌన్సిలర్లు అవేదన వ్యక్తం చేశారు. కొంత మంది మహిళా కౌన్సిలర్లు సమావేశంలో తమకు మాట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. ఏకంగా 12వ వార్డు కౌన్సిలర్ రహమత్ బి చైర్ పర్సన్ పోడియం ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఇది ఇలా జరుగుతున్న సమయంలో కౌన్సిలర్ ఆసీఫ్ తో పాటు మరి కొంత మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే బాలకృష్ణ తీరుపై విమర్శించారు. కమీషన్ల కోసం కేటాయింపులు లేని శ్రీ శైలం బ్యాక్ వాటర్ ను తీసుకు రావడం జరిగిందన్నారు. కేటాయింపులు ఉన్నా పిఎబిఆర్ నీటి పథకాన్ని నీరు గార్చారన్నారు. వరదలు రాక పోతే పురం నీటి సమస్య ఎలా పరిష్కారం అవుతుందన్నారు. దీంతో టీడీపీ కౌన్సిల్లరు అభ్యంతరం వ్యక్తం చేశారు. గొల్లపల్లి నీరు రాక మునుపు హిందూపురంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉండేదని గుర్తు చేశారు. కౌన్సిల్ సమావేశాలలో టిడిపి కౌన్సిలర్లను చులకన భావనతో చూస్తున్నారని టిడిపి కౌన్సిలర్ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వైసిపి, టిడిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. చైర్ పర్సన్ ఎంత సర్ది చెప్పిన వినక పోవడంతో టిడిపి కౌన్సిలర్ రఘువేంద్రను సస్పెండ్ చేశారు. అనంతరం 13వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగి యేడాది కాలం గడుస్తున్నా అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదని ఆ వార్డు కౌన్సిలర్ సునీతరెడ్డి కౌన్సిల్ ముందు ప్రస్తావించారు. 12 వ వార్డులో అభివృద్ధి పనులు జరగలేదని కౌన్సిలర్ రహమత్ బీ తెలిపారు. టేబుల్ అజెండాలోని రెండవ అంశంపై టిడిపి కౌన్సిలర్లు చైర్ పర్సన్ కు డీసెంట్ ఇచ్చారు. అనంతరం మొదటి అజెండాలోని రెండు అంశాలు, టేబుల్ అజెండాలోని రెండవ అంశంలను మినహాయించి అన్ని అంశాలను అమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మేన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కమిషనర్ శ్రీ కాంత్ రెడ్డి, అన్ని విభాగాల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలి

ప్రజాశక్తి - కదిరి టౌన్

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని సిఐటియు నాయకులు జగన్మోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం వ్యవసాయ పరిశోధన కేంద్రం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మావతి, ఫాతిమా, మంజుల, ప్రమీల, సరస్వతి, సీఐటీయూ నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, గంగప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ ఆప్కాస్ చేర్చాలని, వేతనంతో కూడిన సెలవులు అమలు చేయాలని, పని ప్రదేశంలో కార్మికులు పాముకాటు ఇతర ప్రమాదాల గురైనప్పుడు రీసెర్చ్ స్టేషన్ అధికారులు బాధ్యత తీసుకొని వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయి నగర్ లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి గురువారం ప్రత్యేక పూజలతో పాటు, ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమంతో పాటు ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వినియోగంలోకి మార్కెట్ భవనాలు

హిందూపురం : పురపాలక సంఘ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేసిన వాణిజ్య, కూరగాయల మార్కెట్ భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామనిమున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రెవెన్యూ అధికారులతో కలిసి మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి వాణిజ్య సముదాయ భవనం, కూరగాయల మార్కెట్, సెల్లర్ విభాగంలో పూల వ్యాపారస్తులకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ అధికారి సుధాకర్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ లు రాము, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ రవాణా అడ్డగింత

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రూరల్ మండలం కొటిపి పారిశ్రామిక వాడ ప్రాంతానికి అనుకున్న భూముల్లో జరుగుతున్న మట్టి అక్రమ రవాణాను పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులు రవి కుమార్, సిపిఐ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతు గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో మట్టి అక్రమ రవాణా జరుగుతోందన్నారు. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ అధికారులు వారిపై కనీస చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైన మట్టి అక్రమ రవాణ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోక పోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మట్టి తరలింపు జెసిబిని అడ్డుకున్న నాయకులు

పకడ్బందీగా 'పది' పరీక్షలు : ఆర్‌జెడి

ప్రజాశక్తి - బుక్కపట్నం

పదవ తరగతి పరీక్షలు అన్ని వసతులు కల్పించి పకడ్బందీగా నిర్వహించాలని ఆర్‌జెడి రాఘవరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో జిల్లా పరిధిలోని ఎంఇఒ, హెడ్మాస్టర్, స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపల్, కేజీబీవీ హెడ్ మాస్టర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్జెడి, డీఈవో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షా నిర్వహణ అన్ని వసతులు కల్పించాలని, పకడ్బందీగా పక్కాగా పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా అన్ని వసతులు కల్పించాలని చెప్పి సలహాలు సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో మీనాక్షి, డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయంగా దెబ్బతీయడానికే ఆరోపణలు'

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన మహిళ భారతీ తనపై బుధవారం చేసిన ఆరోపణలను వైసిపి బి బ్లాక్ కన్వీనర్ బెల్లం నరేష్ ఖండించారు. గురువారం తన కార్యలయంలో విలేకరులతో మాట్లాడుతు 2019లో ఇంటి స్థలాలలో క్రయవిక్రయాలు జరగడం వాస్తవమేనని, శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ పేరుతో వాయిదాల పద్ధతిలో నగదు కట్టించుకుని 8 సైట్లను బి. భారతి అనే మహిళకు, వారి బంధువుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించామని చెప్పారు. హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడంతో తనకు ఈ ఎనిమిది స్థలాలు తనకు వద్దని కోరిందన్నారు. ఒకే పార్టీలో పనిచేస్తున్నామన్న సదుద్దేశంతో ఆస్థలాలు అమ్మి ఇస్తానని చెప్పానన్నారు. కొందరి మాటలు విని తనపై భారతి తప్పుడు ఆరోపణలు చేస్తోందనిరాజకీయంగా తనను ఎదగనివ్వకుండా చేయడానికి ఇలాంటి ఆరోపణలకు పాల్పడుతున్నారని అన్నారు.

పేలిన గ్యాస్ సిలిండర్
తప్పిన పెను ప్రమాదం

నల్లచెరువు : మండల పరిధిలోని ఉబిచర్ల, గ్రామానికి చెందిన దడిగల రెడ్డప్ప ఇంటిలో గ్యాస్‌సిలిండర్ పేలింది. రెడ్డప్ప అన్నమయ్య జిల్లా గుర్రంకొండ లో జరుగుతున్న శుభకార్యానికి తన కుటుంబంతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఈనేపథ్యంలో గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ఇంటిలోని గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ దాటికి సుమారు పది లక్షల రూపాయలతోనూతనంగా నిర్మించుకున్న గృహం ధ్వంసం అయింది. అయితే ఇంటిలో ఎవరూ లేని సమయంలో సిలిండర్ పేలడంతో పెనుప్రమాదం తప్పినట్లయింది.

దర్గాలో చోరీ

బత్తలపల్లి : బత్తలపల్లి-తాడిపత్రి రహదారిపై మండల పరిధిలోని వెంకటగారిపల్లి సత్రం సమీపంలో గల దర్గాలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. ఈ మేరకు దర్గా ముజావర్ వలీసాబ్ పోలీసులకు పిర్యాదు చేశారు. దర్గాలో మజారాపై ఉన్న 30 తులాలు వెండి ఆభరణాలు. రెండు హుండీలను పగులకొట్టి అందులోని నగదును దుండగులు ఎత్తుకెళ్లారు. పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించారు.

బియ్యానికి నిప్పు

బత్తలపల్లి : కుటుంబ పోషణ కోసం రైతు నుంచి కొనుగోలు చేసిన బియ్యానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన సంఘటన మండలంలోని గుమ్మల్లకుంట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు... గ్రామానికి చెందిన వైసిపి వార్డు మెంబర్ నల్లబోయనపల్లి నారాయణస్వామి, ఆదెమ్మ దంపతులు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పోషణ నిమిత్తం గ్రామంలోని, రైతు నుంచి రూ.5,500లతో రెండు బస్తాల బియ్యం ప్యాకెట్టు తీసుకున్నారు. వాటిని ఇంటి ముందు వేసుకుని సమీపంలోని పనులు చేసుకుంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు బియ్యానికి నిప్పు పెట్టి వెళ్లిపోయారు. ఇంటి వద్ద పొగలు వస్తుండడంతో గమనించిన అదెమ్మ ఇంటి వద్దకు చేరుకుంది. బియ్యానికి నిప్పు పెట్టినట్లు గుర్తించి వెంటనే మంటలను ఆర్పివేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు గ్రామంలో పర్యటించారు. విషయం తెలుసుకున్న వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి బాధితులను పరామర్శించారు.

పోలీసుల తనిఖీలు

బత్తలపల్లి : రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు గొడవలకు దూరంగా ఉండి, ప్రశాంతంగా జీవించాలని బత్తలపల్లి ఎస్‌ఐ పి. శ్రీనివాసులు ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని పత్యాపురం, పత్యాపురం ఎగువతండా, దిగువ తండాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఆనంతరం గ్రామస్తులతో కలిసి గ్రామసభను నిర్వహించారు. గుట్కాలను, మద్యం విక్రయించేవారి ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. రౌడీషీటర్లు. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న సంఘటనలకు గొడవలకు దారితీసి ఘర్షణలకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తమకు సమాచారం ఉండన్నారు. అలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడే వారిపైన కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బత్తలపల్లి : మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ శివశంకరానాయక్ గురువారం పరిశీలించారు. మండలంలోని పోట్లమర్రి, వేల్పుమడుగు, అప్పరాచెరువు, గంటాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ అవసరమైన విద్యుత్ సౌకర్యం, వికలాంగులు కేంద్రంలోకి వెళ్లేందుకు ర్యాంపులు తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలతో సమావేశం ఏర్పాటు చేశారు. స్పందనలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒ భార్గవసాయి, ప్రసాద్, సచివాలయ సిబ్బంది, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

తలుపుల : మండలంలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానని ఎస్‌ఐ దిలీప్‌కుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. క్రమశిక్షణ తప్పితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌పై విచారణ

సోమందేపల్లి : గోరంట్ల మండలం బూదిలి, పరిగి మండలం మోదా సెక్టార్ అంగన్వాడీ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న రజితపై సిడిపిఒ అనురాధ గురువారం నాడు విచారణ జరిపారు. రజిత అంగన్‌వాడీ కార్యకర్తలతో కమీషన్ తీసుకుంటున్నారని, వేధిస్తున్నారన్న ఆరోపణలపై ఆమె గురువారం నాడు సోమందేపల్లి సిడిపిఒ కార్యాలయంలో విచారణ చేపట్టారు. సంబంధిత అంగన్‌వాడీలతో వివరాలను సేకరించారు. అయితే ఈ విచారణలో రజిత ఎలాంటి కమీషన్లు తీసుకోలేదని అంగన్‌వాడీలు సిపిడిఒకు తెలిపారు. కాగా సూపర్‌వైజర్ రజితను మోదా సెక్టార్ నుంచి మారుస్తున్నట్లు సిడిపిఒ తెలిపారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

హిందూపురం : పట్టణంలో ఓ అనాథ మృతదేహానికి ముస్లిం సోదరులు అంత్యక్రియలు నిర్వహించారు. హిందూపురం వన్ టౌన్ ఎస్‌ఐ అక్బర్ సల్తనత్- ఏ-ఖుదాదద్ అధ్యక్షులు అతిఖుర్ రహమాన్, ఉప అధ్యక్షులు షాహిద్ రజా ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. తమ సొంత నిధులతో హిందూ సాంప్రదాయ ప్రకారం శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవకు కులం, మతం అడ్డు రాదని అన్నారు.

సిద్ధం సభను విజయవంతం చేయండి

హిందూపురం : ఈ నెల 18న రాప్తాడులో జరగనున్న సిద్ధం సభకు హిందూపురం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి నాయకులు వేణురెడ్డి పిలుపు నిచ్చారు. సభ విజయవంతంపై గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో హిందూపురం రూరల్ మండల నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా హిందూపురం రూరల్ మండలానికి 50 బస్సులను కేటాయించడం జరిగిందని, ఈ సభకు పెద్ద ఎత్తున అందరు పాల్గొనివిజయవంతం చేయాలన్నారు. అనంతరం సిద్ధం సభకు సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంలో నాయకులు బసిరెడ్డి, మండల వ్యాప్తంగా ఉన్నా సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీర జవాన్లకు ఘన నివాళులు

ధర్మవరం టౌన్ : ఐదేళ్ల కిందట జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామాలో సైనిక వాహన శ్రేణిపై పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు ఆత్మాహుతికి దాడికి పాల్పడిన ఘటనలో 40 మంది సైనికులు మృతిచెందిన ఘటన సందర్భంగా పట్టణంలోని ఆదర్శ పార్కు నందు అమరులైన వారికి ఆదర్శ సేవా సంఘం సభ్యులు ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న ప్రకాష్ బిమిశెట్టి కష్ణమూర్తి, గుద్దిట్టి నాగార్జున, అడ్వకేట్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం జవానులు ప్రాణాలు అర్పించడం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. అమరులైన 40 మంది సైనికులకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీరాములు, పవన్ కుమార్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

హిందూపురం : పరిగి మండలం శాసనకోట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సప్తగిరి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మంజునాథ్, స్థానిక సర్పంచి నరసింహారెడ్డి, ఎంపీటీసీ నాగజ్యోతి, పాఠశాల హెడ్మాస్టర్ ఆనంద్ రాజు, హై స్కూల్ ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలి

ధర్మవరం టౌన్ : గతంలో ఆర్టీసీలో ఇచ్చిన విధంగానే అన్ని కేటగిరిల ఉద్యోగులకు 2011 నారమ్స్ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని ఎన్‌ఎంయూ జోన్ వైస్ ప్రసిడెంట్ వైజె ప్రేమ్‌కుమార్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, మధు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎన్‌ఎంయూ నాయకులు, కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి డిపో ఎదుట నిరసన చేపట్టారు. ఈ నిరసనలో గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు హరికృష్ణ, కుమార్, నాయకులు హనుమాన్, వైవీఎల్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.